రాంపు

పురుషుడు!

బి. యస్. కుమార్

రొచ్చిని బూటు లేసులు విప్పు

గాపర్ బజారు కెళ్ళొద్దామని

రావా?" మేడ మెట్లు దిగి

లోంచి వినవస్తోన్నట్టుంది

ఏనయినా గుర్తుందా నీకు?"

ఆదివారం కదూ!"

"ఏమిటి హుషారుగా బయటకి వెళ్ళినవాడివి యింత డల్ గా తిరిగొచ్చావ్? ఏమయింది డాడీ!"

"అమ్మా భవానీ! పదహారేళ్ళయింది నువ్వు పుట్టి. అయిదేళ్ళయింది మీ అమ్మని కోల్పోయి. ఈ ఐదేళ్ళుగా తల్లీ-తండ్రి నేనే అయి పెంచాను నిన్ను. రేపు నాకేదయినా అయ్యిందనుకో! ఆ తర్వాత...ఆ తర్వాత నిన్ను ఎవరు చూస్తారమ్మా?" ఆవేదనగా అన్నాడు గోవిందరావు.

"డాడీ! ఏమిటి యివ్వాళ వింతగా మాట్లాడుతున్నావ్?" గాభరాగా అంది భవాని.

"ఇందులో వింతేముందమ్మా! పుట్టిన ప్రతివాడూ చావక తప్పదుకదా! అందుకే దీపముండగానే యిల్లు చక్కదిద్దుకోవాలన్నారు పెద్దలు...

"సాధ్యమైనంత త్వరగా నీకు మేరేజ్ చేసేస్తే మిగిలివున్న ఆ ఒక్క బాధ్యతా తీరిపోతుంది. నిన్నూ ఈ ఆస్తినీ అల్లుడే కాపాడుకుంటాడు."

"నో...నో డాడీ! అయ్ వోంట్ అగ్రీ. నా కూతురికి అప్పుడే పెళ్ళి చెయ్యను, బాగా చదివిస్తాను అని అందరితోనూ చెప్పావు. కనీసం ఎమ్మే అయినా కావాలనుకుంటున్నాను. ఆ తర్వాత యు. ఎస్. ఏ. పంపుతానని నువ్వే చెప్పావు. ఇప్పుడింకా బియ్యే ఫస్టియరే! నో— లెట్ మీ స్టడీ!"

"పదిరోజుల్లోగా నువ్వు పెళ్ళి చేసుకోకపోతే నీ పెళ్ళి నేనెప్పుడూ చూడలేనమ్మా!" గోవిందరావు కంఠం రుద్ధమయింది.

"ఎందుకని?" ఆశ్చర్యంగా అడిగింది భవాని.

హోతాను గాబట్టి'' నీళ్ళ
ాని, గిరుక్కున తనగది
ాడు గోవిందరావు.
యింది భవాని!

2

సుపుపచ్చని దేహచ్ఛాయ,
రుదులవరకు వ్రేలాడే బిరు
లాంటి ముక్కు.
కం బొట్టు వినీలాకాశంలో
తెస్తోంది. అందమైన ఆ
లా? అన్పిస్తున్నాయి...''
చెప్పటానికొక్కాదు స్పైడర్
ంది...'' బుంగమూతితో

డేటు ఫిక్స్ చెయ్యటాని
ఆపుకుంటూ అన్నాడు

నేనే ఫిక్స్ చేస్తానన్లేదు.
.నీతో ఓ విషయంగురించి
భవాని.
నా బావమరిది. అంటే
కేళ్ళుంటుంది. అందము,
గా త్రీభవించిన కుర్రాడు.
వర్శిటీ కంతా ఫస్టుగా
ప్రముఖ చేతి గడియారాల
వేస్తున్నాడు.

సరస్వతమ్మ బ్రతికున్నంతవరకూ తమ్ముణ్ణి కొడుకులా పెంచింది. చనిపోతూ చివరికోరికగా మురళిని, భవానిని దంపతులుగా చెయ్యమని కోరింది.

మురళి అంటే భవానికి ఆపేక్ష. భవాని అంటే మురళికి అభిమానం. వాళ్ళిద్దరూ పెద్దయ్యేసరికి ఆపేక్ష, అభిమానం—రెండూ కల్సిపోయి 'అనురాగం'గా రూపం దాల్చింది. వాళ్ళిద్దరూ కాబోయే దంపతులు!

"ఏమిటో అంత సీరియస్ విషయం?" నవ్వుతూనే సోఫాలో కూర్చున్నాడు మురళి.

భవానికూడా అదే సోఫాలో అతని ప్రక్కనే కూర్చుంది.

"డాడీ, ఎటువంటి వ్యక్తి?"

"ఏం, అలా అడిగావ్?"

"ప్లీజ్ ఆన్సర్ టు ది పాయింట్"

"మంచివాడు."

"యింకా"

"ప్రతి ఒక్కరితోనూ కలుపుగోలుగా మాట్లాడుతాడు."

"యింకా?"

"ఎవర్నీ నొప్పించే స్వభావంకాదు"

"ఊఁ అసలు విషయం రానేలేదు నీ నోట్నుండి" కాస్త అయిష్టంగా అంది భవాని.

"ఎప్పుడూ నవ్వుతూ నవ్వించే స్వభావం గలవాడు"

"ఆఁ...అదీ పాయింటు. ఇప్పుడు కరక్టుగా చెప్పావ్. బుద్ధి తెలిసినప్పటి నుండీ వుద్యోగం వచ్చేవరకూ డాడీ దగ్గరే వున్నావ్. అవునా?"

ి ప్లా! అసలు విషయం
రలి.

న ముభావంగా వుండటం
నలో తను కుమిలిపోవటం
ని — ఎప్పుడేనా గమనిం

ంనుండీ చూస్తున్నాను.
ంగా వుంటాడు. ఏదో
ాడు. ఒక్కోసారి కుమిలి
ల్సిన పని మర్చిపోతాడు.
ంటాడు. ఎప్పుడూ ఏదో
ంగా ముభావంగా
ప్పడు.

ా తొలుస్తూన్న ఆ బాధ
ఆయన అలా మారిపోవ
రోజులకే మనిషి సగానికి
ఆలోచించినా అంతుబట్ట
పంపాను. ఆయన దేనికి
కైనా చెబుతాడేమోనని
విషాదఛాయలు క్రమ్ము

ము ఉదయం తనని ఏదో
రాడ అదోరకంగా
ము కన్పించాడు. పనుల
సరిపెట్టుకున్నాడు తను.
వుందన్న మాట.

అదే విషయం చెప్పాడు మురళి.

"కొంపదీసి నీకు మెసేజ్ యిచ్చి నేను పిలిపించిన విషయం చెప్పావేమిటి?" ఆత్రంగా అంది భవాని.

"లేదు. మెసేజ్ లో అలా చెప్పొద్దని నువ్వే తెలిపావ్ గదా!"

"వెరీగుడ్. యింకో ముఖ్యవిషయం."

"ఏమిటది?"

"గత ఆదివారం...డాడీ తొలిసారిగా విషాదంగా కన్పించినరోజు...నా పెళ్ళి విషయం ఎత్తాడు. నా పెళ్ళి విషయం ఆయనకి పెద్ద సమస్య అయి కూర్చుందిట."

"కారణం అడగలేకపోయావా?"

"అడిగాను. తను పదిరోజుల్లో చనిపోతాడట!!!"

"ఆఁ?!"

"అవును. తను పదిరోజుల్లో చనిపోతాడని తనకి ఎలా తెల్సు? ఎవరు చెప్పారు? ఎవరేనా చంపుతామని బెదిరించి వుంటారా? ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటున్నాడా? కారణం?

"ఈ రోజు ఆదివారం. అంటే ఈ రోజుకి సరిగా వారమైంది ఆయన యిలా వుండబట్టి. ఆయన చెప్పిన ప్రకారం ఇంకా మూడు రోజులుంది గడువు.

"దిగులుతో మనిషి ఈ వారంలోనే సగమైపోయాడు. రోజులు గడిచేకొద్దీ మరీ దిగజారిపోతున్నారే కాని ఆయన ముఖంలో సంతోషఛాయలు మచ్చుకైనా కాన రావటం లేదు. నాకేమీ తోచటంలేదు. ఈ విపత్తునుండి డాడీని నువ్వే కాపాడాలి మామయ్యా!" భవాని కనులు చెమ్మగిల్లాయి. ఆమె కంఠం రుద్ధమైంది.

"నువ్వేం కంగారు పడకు, ఆయన విషయం నెమ్మదిగా నేను రాబడతాను. ఆయనలోని మానసిక దుర్గతని పోగొట్టడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాను" అన్నాడు మురళి.

3

సాయంత్రంవరకూ గోవిందరావుని గమనించి భవాని చెప్పిందాంట్లో అబద్ధం ఏమీ లేదని గ్రహించాడు మురళి.

ఏరోడ్రోమ్ నుండి తనని ఇంటివద్ద డ్రాప్ చేసి రెస్టు తీసుకోమని చెప్పి వెళ్ళిపోయాడు. మధ్యాహ్నం వచ్చి కష్టంగా యోగక్షేమాలు విచారించి తన గదిలోకి వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత అన్యమనస్కంగా బయటికి వెళ్ళినవాడు సాయంత్రం ఆరు తర్వాత వచ్చాడు. రాగానే కాఫైనా తీసుకోకుండా తన గదిలోకి వెళ్ళిపోయాడు.

భవాని చెప్పిన విషయాలన్నీ మరోసారి మననం చేసుకున్నాడు మురళి. తనే గోవిందరావు గదిలోకి నడిచాడు.

కష్టంగా నవ్వి తిరిగి ముభావంగా మారిపోయాడు గోవిందరావు.

ఇలా అయితే లాభంలేదని నేరుగా రంగంలోకే దూకాడు మురళి.

"నీకెలా తెలుసు?" ప్రశ్నించాడు.

"యిలాంటివి ఒకరు చెప్పాల్సిన పనేలేదు బావా! చూడు, ఎలా అయిపోయావో! నాపై నీకు అభిమానం వుంటే అసలు విషయం ఏమిటో చెప్పు" మొదట్లోనే చివరి అస్త్రం వదిలాడు మురళి.

"మురళీ! ఈ రోజు ఏపో లేదీ! పదో లేదీలోగా మీ ఇద్దరికీ పెళ్ళిచెయ్యాలని అనుకున్నాను. కాని అసలు కారణం చెప్పేవరకూ పెళ్ళిమాటెత్తొద్దని ఖండితంగా చెప్పేసింది బేబీ!"

"భవాని చెప్పేదేమిటి? నేనే చెబుతున్నాను. అసలు విషయం చెప్పేవరకూ మా ఇద్దరి పెళ్ళి జరగదు."

"మురళీ! నువ్వుకూడ.."

"అవునుమరి. నీ బాధ నీదేకాని భవానిని గురించి ఆలోచించావా? పదిరోజుల్లో చనిపోతానని చెప్పావుట. ఆ పిల్ల ఎంత బాధపడిందో తెల్సా? అసలు నేనూ ఓమాట అడగాలనుకుంటోన్నాను."

"నన్నా?"

"అవును."

"అడుగు మురళీ!"

"నేనెప్పుడు చనిపోతాను?"

"మురళీ?!"

"భవానిని పెళ్ళిచేసుకునే ముందు నా ఆయుష్షెంతో తెల్సుకోవాలనుంది."

"ఛ. అవేం మాటలు?

"అవును. ఆ పిల్ల అమాయకురాలు. నేను యింకాచాలా కాలం బ్రతికే పక్షంలోనే పెళ్ళాడుతాను."

"నీ ఆయుష్షెంతో నాకెలా తెలుస్తుంది?"

"నీ ఆయుర్దాయం నీకు తెల్సినప్పుడు నాది మాత్రం ఎందుకు చెప్పలేవు?"

ఏం చెప్పాలో తోచలేదు గోవిందరావుకి.

ఆ సమయాన్ని దుర్వినియోగం చేసుకోలేదు మురళి.

ప్రారంభించాడు గోవింద

దయం నేను, దయానంద్
ప వెళ్ళాం."

చెప్పుకుంటారు."
తుడు కాలేదు బావా!"
న్నానా? అతని స్వరూప

స్వరూపులం కాదంటావా

తా సేవలందుకోటం లేదు.
పతి శనివారం సాయంత్రం
మాట్లాడి వస్తారట."
చూశాడు మురళి.
యితే ఆయన వాటిని స్వీక

గాడు. చెప్పాను. అంతే!
గాడు. మన భవాని పేరు,
, మీ అక్కయ్యగురించి,
.."

సరిగ్గా పన్నెండు గంటలకి
"

తాండవిస్తోందట."

"నువ్విలా నమ్మావ్?"

"నమ్మకపోవటానికి ఆస్కారమే లేదే! నన్ను అతనెప్పుడూ చూళ్ళేదు. మన బేబీని అసలే చూళ్ళేదు. మన బిజినెస్ వ్యవహారాలూ అవీ అతనికెలా తెలిశాయ్? మన బేబీ గడ్డంపై నల్లని చిన్న పుట్టుమచ్చ వుందని వూహించటం సాధ్యమా? అవన్నీ నిజాలు. నేను చని పోవటం మాత్రం అబద్ధమంటావా?"

"నిజంగా అంత మహిమగలవాడా ఆ స్వామి?"

"నమ్మకమనేది చెప్పడు మాటలకి కలగదని నీకు యిది వరకే చెప్పాను. కావాలంటే."

"అయితే నేనోసారి ఆయన్ని చూడాలి."

4

అదో పెద్ద బిల్డింగ్. చుట్టూ కాంపౌండ్. ఎన్నో రకాల పూల మొక్కలు కుండీలలో ఎంతో అందంగా వున్నాయి.

అరలుగల పెద్దపెద్ద చెక్కపెట్టెల్లోని పెంపుడు పావురాలు తెల్లగా_దూదిముక్కల్లా. అక్కడ నెలకొన్న కాంతికి చిహ్నాలుగా అందంగా తిరుగాడుతూ ఆడు కుంటోన్నాయి.

"ముక్తిమార్గ" అన్న అందమైన పెద్ద అక్షరాలుగల బోర్డువంక ఓసారి చూసి చెప్పులు బయటే వదలి లోపలి కడుగుపెట్టాడు మురళి.

లోపల పెద్ద హాలులో ఆడా_మగా_భక్తులు కాబోలు! బారులుతీరి కూర్చొని వున్నారు. వారందరి మధ్య ప్రసన్న వదనంతో కళ్ళుమూసుకొని ధ్యానంలో నిమగ్నులై వున్నారు నిత్యానంద స్వామి!!

ర్యుల వెలుగుతో ప్రకాశి
రీరాన్ని వింత కాంతితో

ఉండదు. జడలుగట్టిన తల
రు. చిరునవ్వుని చిందించే
లమైన భుజాలు. మెడలో
కమండలం. జబ్బ క్రింద
ద్రాక్షమాల.
త్రిపుండంటోన్న స్వాముల
చారు. భక్తుల మనసులు
వ్వులయ్యాయ్.
సంతో హాలంతా కలయ

, ఆప్యాయత పుట్టిపడే
ఆతని కంఠధ్వని కూడ

తుడిపై నమ్మకం సన్నగిల్లు
ాలు హెచ్చిపోతోంది.
స్వార్థచింతన, భక్తికి
దీనికి కారణం ఏమిటి?

న్నాడు. కాని కోరికల్ని
కపోతున్నాడు. కోరికల్ని
వలో వుంటుందనే నగ్న
న్నాడు. ఏ కోరికా లేని
గా వుంటుందని తెలుసుకో

"సరే. యివన్నీ ప్రతిరోజూ చెబుతోన్నాను. మీరూ వింటోన్నారు. నేనెన్నిసార్లు చెప్పినా మీరెన్నిసార్లు విన్నా నేను కోరేది ఒక్కటే! ఈ లోకం మిథ్య. మనమంతా మిథ్యే! ఆస్తిపాస్తులు, సుఖభోగాలు, కుల గోత్రాలు అన్నీ మిథ్యే!!! తనువు చాలించాక ప్రతి మానవుడూ చేరేది మరుభూమే!

"మరుభూమిలో ఏ తేడాలూ వుండవ్! ఏ ఆస్తిపాస్తులూ వెంటరావు. ఏ బాంధవ్యాలూ వెంబడించవ్! ఆఖరుకు ఎన్నోయేళ్ళు ప్రాణప్రదంగా చూసుకున్న శరీరాన్నీ ఎముకల్నీకూడ మరుభూమిలోనే వదలి వెడుతుంది ఆ మంటల్లో పవిత్రత చెందిన మానవుడి ఆత్మ!!!

"ఏం ప్రయోజనం? వెంటరాని ఆస్తిపాస్తుల కోసం తాపత్రయపడి వెధవ కోరికల్ని పెంచుకొని వాటిని నెరవేర్చుకోటం కోసం అడ్డదారులు త్రొక్కి నానాగడ్డి కరచి సంపాదించి ఏం సుఖపడగలుగుతోన్నాడు మానవుడు?

"నిజానికి సంపదలో ఎన్నో సందేహాలున్నాయి. ఎన్నో బాధలు, భయాలు, కలతలు, కన్నీళ్ళు-ఇంకా ఎన్నో, ఎన్నెన్నో వున్నాయి. వాటన్నిటినీ త్యజించి, సంతృప్తిని మించిన సంపద లేదని తెలుసుకోగల్గినవాడే నిజమైన మానవుడు! కోరికల్ని అదుపులో పెట్టుకోగలిగిన మానవుడు భగవత్సమానుడు!!!

"అటువంటి శక్తి దైవచింతనవల్ల లభిస్తుంది. మీ మీ కోరికల్ని భక్తిమార్గంవైపు మళ్ళించండి. ముక్తిమార్గంలో పయనించి సరైన గమ్యం చేరుకోండి." వుపన్యాసాన్ని ముగిస్తూ నెమ్మదిగా కళ్లు మూసుకున్నారు స్వాములవారు.

అంతవరకూ ఆయన శాంత గంభీర స్వరంతో యిచ్చిన వుపన్యాసాన్ని మంత్రముగ్ధుల్లా వింటూ కూర్చుండిపోయిన భక్తులు ఒక్కసారిగా తేరుకున్నారు. భక్తిగా తలలు వంచి నమస్కరించారు ఆయన మాటల్లో అతిశయోక్తి లేదని అంగీకరించినవారిలా.

"భక్తులారా!" స్వాములవారి శిష్యుల్లో ఒకడు లేచాడు. ఆ ప్రదేశమంతా నిశ్శబ్దంతో నిండిపోయింది.

"యధాప్రకారం శ్రీవారు మీలో యిద్దర్ని ఎన్నుకుంటారు. వారు తప్ప తక్కినవారందరూ వెళ్ళిపోవచ్చు. ఆ యిద్దరు అదృష్టవంతులూ శ్రీవారిచే భూత-భవిష్యత్ వర్తమానకాలాలని గురించి తెలుసుకోవచ్చు వారికి సంబంధించినంతవరకూ."

హాల్లో చీమ చిటుక్కుమన్నా స్పష్టంగా విన్పించేంతటి గంభీర నిశ్శబ్దత ఆవరించుకుంది. ప్రతి ఒక్కరూ స్వాములవారు తననే పిలుస్తారన్న ఆశతో, పిలవాలన్న కోరికతో అమితాసక్తితో ఎదురుచూస్తోన్నారు.

మురళికి ఏదో తెలియని ఎన్నో భావాలు జనించసాగాయ్. స్వాములవారు ఎవర్ని పిలుస్తారు? వారి జీవితానికి సంబంధించిన వివరాలు ఎలా చెప్పగలుగుతారు? తనని పిలిస్తే బావుండును. తన కొన్ని సందేహాలు ఆయన తీర్చగలదేమో...!

తనని పిలిస్తే ఏయే ప్రశ్నలడగాలో ఆలోచించుకుంటూ రెండు నిమిషాలు గడిపాడు మురళి.

నెమ్మదిగా కళ్ళు తెరిచారు స్వాములవారు. భక్తుల గుండెలు ఆత్రంతో ఒక్కక్షణం ఆగి మళ్ళీ కొట్టుకోనారంభించాయి.

భక్తులందరివేపూ ఓ మారు తేరిపార చూశారు స్వాములవారు. స్త్రీల వరుసలో ఓ అమ్మాయిని, పురుషుల వరుసలో ఓ యువకుణ్ని వేలుపెట్టి చూపించారు.

అమ్మాయెవరో కాని, ఆ యువకుడు మాత్రం మురళి!!

మిగతా భక్తుల వదనాలు చిన్నబోయాయి. ఇక అక్కడ వుండి చేసేదేదీ లేనట్టుగా ఒక్కొక్కరుగా నిష్క్రమించారు.

ఆ అమ్మాయికి పద్దెనిమిది-ఇరవై మధ్య వయసు వుంటుంది. చదువుకున్న అమ్మాయని మొహం చూస్తేనే చెప్పొచ్చు. ఆకర్షణీయమైన విగ్రహం. రింగు రింగుల ఒత్తైన పొట్టి వెంట్రుకల్ని రబ్బర్ రింగ్‌తో బిగించింది. విశాలమైన నుదుట ఆకుపచ్చని తిలకబొట్టు మెరుస్తూంది.

"నీ పేరేమిటమ్మా?" ప్రసన్నవదనంతో ఆమెవేపు చూస్తూ అన్నారు స్వాములవారు.

ఆ అమ్మాయి తడబడినట్టుగా స్వాములవారివంక చూసి నెమ్మదిగా వెనుదిరిగి మురళికేసి దృష్టిసారించింది.

"అర్థమైందమ్మా! ఆ అబ్బాయి నీ వివరాలు వింటాడనేగా! ఫర్వాలేదు అతనీ దేశస్థుడు కాదులే...!"

వులిక్కిపడ్డాడు మురళి. 'తనీ దేశస్థుడు కాడని అతనెలా చెప్పగలిగాడు???'

"చెప్పమ్మా!" మరోసారి ఆమెవేపు చూశారు స్వామి.

"యశోద..." తగ్గుస్వరంతో చెప్పిందామె.

అరనిమిషంపాటు కళ్ళు మూసుకున్నారు స్వామి. ఆ తర్వాత కనులు తెరచి సూటిగా ఆమెవేపు చూశారు. ఆయన ముఖం నెమ్మదిగా గంభీరతని సంతరించుకుంది.

సంతానం. యిద్దరూ ఆడ
క్ ఆఫ్ హైద్రాబాద్ లో

కూడక్కురాలే వున్నాయి.
ప్రారంభమౌతుంది."
చెల్లెలి పేరు సుగుణ" ఆశ్చ

యిని ప్రేమిస్తోంది. ఆ
యకపోయినా నీ చెల్లెలు
అబ్బాయిని నువు మూగగా

"స్వామీ! ప్రభాకర్ ని...
దా??"
రోజూ మీ ఇంటికి నీకోసం
కాదు. మీ చెల్లెలికోసం.
డు. అయితే ఆ చనువు
న్నదే సుమా!"
టలు పట్టాయి. మాట్లాడ

పిలిస్తే ప్రభాకర్ తో నీ
నుకున్నావు. అవునా?"
శోద దిగులుగా.

కాదు. మీ చెల్లెలుకూడ
దు."
యశోద అప్రయత్నంగా.

"అవును. వాళ్ళిద్దరూ పెళ్ళిచేసుకున్న నెలలోగా ప్రభాకర్ పాముకాటుకి గురై చచ్చిపోతాడు. అలాగని మీ యిద్దరూ చేసుకుంటే సుగుణ ఆత్మహత్య చేసుకుంటుంది."

గడగడ వణికిపోయింది యశోద. "మరెలా స్వామీ! వాళ్ళిద్దరూ పెళ్ళిచేసుకోకుండా అడ్డుపడినా..."

"మీ చెల్లెలు బ్రతకదు."

ఏం మాట్లాడటానికీ అర్థంకాక శిలలా నిల్చుండి పోయింది యశోద.

"నాకు...నాకేం చెయ్యటానికి పాలుబోవటంలేదు... అదసలే మొండిమనిషి. తను అనుకున్నది జరక్కపోతే ఎంతకైనా తెగిస్తుంది. పెళ్ళైన నెలకే యింత ఘోరం జరుగుతుందని ఎలా చెప్పటం? చెబితే నమ్ముతుందా? ప్రభాకర్ నుండి నేనేదోఆశించి ఈ పెళ్ళి నేనే కాకుండా చేస్తున్నానని అపోహపడుతుందేమో! పెళ్ళి జరిపిస్తే నెలలోగానే నా చెల్లెలు...నో...నో...నా చెల్లెలు పెళ్ళి పారాణి ఆరకముందే విధవకాకూడదు. నాకు దూరం కాకూడదు. స్వామీ! నా చెల్లిని మీరే కాపాడాలి..." దీనంగా అంది యశోద.

"అలాగేనమ్మా! రేపు శుక్రవారంనాడు ఇదే సమయానికి మీ చెల్లెల్ని తీసుకురా! ఆ అమ్మాయికి నా చేతో భస్మమిస్తాను. అది సేవిస్తే ప్రభాకర్ పై ఆమెకున్న భ్రమ, ప్రేమ భస్మమైపోతాయి. ఆ తర్వాత ఆమెకు మరో సంబంధం చూడండి."

"అలాగే స్వామీ!" భక్తితో నమస్కరించింది యశోద.

ృరా. నేనీ అబ్బాయితో

ంది యశోద.

ంతవరకు వారి సంభాషణ

ికండి. ఆమె వివరాలు
ంవరు విన్నా నా కథ్యం
ణి కాను. ఆమెని వుండ
...మీకు ఇతర పనులేవీ
ాటుండండి'' అన్నాడు.

అభ్యంతరం లేకపోతే
నాయనా?'' ప్రసన్న

వి సూటిగా మురళి వేపు

ప్పాడు ఎందుకొచ్చావ్
ంతోనే!

లాంటి వాటిపై నమ్మకం
పేరు తెలుసుకోగానే
్నాయి? అన్ని విషయాలు
హాత్రం ఎందుకు అడిగి
డ ఒక 'క్లూ' దొరికితే
ా జ్యోతిష శాస్త్రాన్ని
మెస్మరిజమో హిప్నాటి

"నిజం చెప్పాలంటే నా కిలాంటి జ్యోతిష్యం వగైరా లంటే నమ్మకంలేదు స్వామీ! కాని యిక్కడికొచ్చాక మిమ్మల్ని చూశాక, యశోదగారితో మీరు మాట్లాడాక నా అపోహలన్నీ తొలగిపోయాయి. నా అజ్ఞానాన్ని మన్నించండి. మీరు చెప్పబోయే విషయాలకోసం వెయ్యి చెవుల్తో సిద్ధంగా వున్నాను" భక్తిగా చేతులు కట్టుకున్నాడు మురళి.

స్వాములవారి పెదవులపై లిప్తపాటు చిరుమందహాసం నాట్యంచేసింది. "సంతోషం నాయనా! ఈనాడు నువ్వు ముక్తిమార్గంలో పయనించే బాటపై తొలి అడుగు మోపావు. చిరంజీవునివై వర్ధిల్లు."

"ధన్యుణ్ణి.."నమ్రతగా చేతులు జోడించాడు మురళి.

"నువ్వు రావటానిక్కూడ కారణం అదే! నీవారి విషయంలో నిజానిజాలు కనుక్కుందామని వచ్చావు. అవునా?"

"అవును..."

"నీ తాలూకు ప్రస్తుతం నువ్వు రావటానికి కారణమైన వ్యక్తి పేరులో అయిదక్షరాలున్నాయి. మొదటి అక్షరం 'గ'కారంతో మొదలవుతుంది."

"అవును స్వామీ! గోవిందరావు. మా బావ."

"అతను మొన్న మా పిలుపుకి అర్హుడయ్యాడుకదూ!" తలూపాడు మురళి.

"అర్థమైంది. అతనికి ఈ నెల పదో తేదీ_అంటే రేపే! మరణం రాసిపెట్టబడి వుంది."

"అదే. ఆ విషయం మీ నోటివెంట విన్నప్పటినుండీ ఆయన మనసులోనే కృశ్శిపోతున్నారు. అతని ఆయుష్షు

తీరటం మాట అటుంచి ఈ దిగులుతోనే కన్నుమూసేట్టున్నాడు. ఏది చెప్పినా ఫర్వాలేదు. కాని 'నువ్వు ఫలానా రోజు ఛస్తావ్' అని చెబితే ఆ మనిషి గతేం కాను?"

"మాకు తెలిసిన విషయాలన్నీ చెబుతాం నాయనా! తెలియని విషయాలు లేనపుడు అన్నీ చెప్పాల్సివస్తుంది. అన్నీ కాకపోయినా కొన్నైనా చెప్పాలి. వాటిలో మీ బావగారి విషయంలో అది అతి ముఖ్యమైనది. నేను చెప్పకపోయినా రేపు మీ బావకి ఉత్తరక్రియలు కావటం తథ్యం. మరణం ముందే తెలిసినప్పుడు, అలాగా చక్కబెట్టుకోవల్సిన పనులుంటే చక్కదిద్దుకోవచ్చుకదా!"

"అయితే మా బావగారి చావు" భయంగా అన్నాడు మురళి.

"రావుగారి చావు రేపు రాత్రికి తప్పదు. భూమ్యాకాశాలు బ్రద్దలైనా నా నాలుకదాటి వచ్చిన మాట అబద్ధం కాదు. దీపముండగానే యిల్లు చక్కదిద్దుకోండి..."

పిచ్చివాడిలా తలూపాడు మురళి...

5

ఆ రోజే పదో తేదీ!!!

అమావాస్య రోజులు కావటంతో ఆకాశం 'తారు' రంగుని పులుముకుంది.

ఆకాశమైతే నిర్మలంగా వుంది కాని గోవిందరావు మనసు మాత్రం భయంతో అల్లకల్లోలంగా వుంది! గడియారం చేస్తూన్న 'టిక్, టిక్' మనే శబ్దంకూడ అతని గుండెపై సమ్మెట పోట్లలా ఊహింపజేస్తూంది.

గడియారం వేపు చూశాడు గోవిందరావు. పదకొండూ యాభై అయిదు!!

అతనిగుండె ఒక్క క్షణం ఆగి తిరిగి కొట్టుకో నారంభించింది.

'అయిపోయింది. మరో అయిదు నిముషాల్లో తను అందరికీ దూరం కాబోతున్నాడు. ఇహలోక బంధాలన్నీ తెంచుకొని పరలోకపు అనుభవాలు చవి చూడ బోతున్నాడు.

తన ఒక్కగానొక్క కూతురు పెళ్ళిని కళ్ళారా చూడలేక పోయాడు తను. ఆమె మొండి పట్టుదలకి వారధి కట్టలేకపోయాడు.

మురళికూడ తన ఆవేదనని అర్థం చేసుకోలేక పోయాడు. ఫలితంగా వాళ్ళిద్దర్నీ దంపతులుగా ఆశీర్వదించే అదృష్టాన్ని తను కోల్పోయాడు!

స్వాములవారి దర్శనం చేసుకుని తనదగ్గరికి వచ్చిన మురళి తనని సముదాయించాడు. అలాంటి పిచ్చి నమ్మకాలేవీ పెట్టుకోవద్దని, ధైర్యంగా వుండమని ధైర్యం చెప్పాడు.

కాని, ఆ మాటలు చెబుతోన్న మురళి కంఠస్వరంలోని దైన్యాన్ని, అపనమ్మకాన్ని తను స్పష్టంగా గుర్తించగలిగాడు. స్వాములవారి పట్ల మురళికూడ నమ్మకం కల్గిందని సులువుగా గ్రహించాడు.'

ఆలోచిస్తూనే మరోమారు క్లాక్ వంక చూశాడు గోవిందరావు. పదకొండూ యాభైనిమిది!!!

"భగవాన్! నా తదనంతరం నా కూతుర్ని కాపాడి మురళితో వివాహం జరిపించే భారం నీదే..." చేతులు జోడించి ఆ రెండు నిమిషాలూ దైవప్రార్థన చేసే వుద్దేశ్యంతో కళ్ళు మూసుకున్నాడు గోవిందరావు.

ఒక్కొక్క క్షణం గడచిపోతోందని చెబుతోన్నట్టుగ గడియారం 'టిక్ టిక్' మని శబ్దం చేస్తూనే వుంది.

సెకన్లు భారంగా గడిచిపోయాయి.

తన ప్రక్కన మంచంపై ఏదో 'దబ్' మని వస్తువు పడినట్టు అనిపించి వులిక్కిపడి కళ్ళు తెరిచాడు గోవిందరావు.

తనని కాటు వెయ్యడానికి ఆత్రంగా వస్తూన్న పాము గాటి పాము! పాము ప్రయత్నాన్ని విఫలంచేస్తూ దాని గొంతుకని ఒడిసిపట్టుకున్న బలిష్టమయిన చెయ్యి!

తన గదిలో తనకి తెలీకుండా తన ప్రాణం కాపాడ్డం కోసం మరొకరు యింతవరకూ దాక్కుని వున్నారా? ఎవరు? మురళి కాదుగదా?

"మురళీ!" అంటూ మంచం దిగిన గోవిందరావు ఆశ్చర్యపోయాడు.

అతను మురళి కాదు! మరెవరు?

"బావా! నేనిక్కడున్నాను." బీరువా చాటునుంచి చిరునవ్వుతో ఎదురొచ్చాడు మురళి. అతని వెనుకే భవాని కూడా వచ్చింది.

"మురళీ! ఏమిటిది? వీరెవరు?" ఏదీ అర్థంగాని అయోమయావస్థలో అప్రయత్నంగా అడిగాడు గోవింద రావు.

"వారెవరో కాదు. ప్రఖ్యాత డిటెక్టివ్ జలంధర్!"

"అయితే స్వాములవారు చెప్పిన జోస్యం నిజం కాదా?" గొణిగాడు గోవిందరావు.

"ఏం? నిజం కావాలనుందా? అసలు స్వాములవారే నిజంకాదు."

"అవును గోవిందరావుగారూ! ఋజువు చూస్తారా?" అంటూ వెనక్కితిరిగి చప్పట్లు కొట్టాడు జలంధర్.

మరునిమిషంలో ఇరవయ్యేళ్ళ బలిష్టమయిన జలంధర్ ఆఫీస్ బోయ్ గోపి ఓవ్యక్తి కి చొక్కాపట్టుకొని బరబరా లాక్కొచ్చాడు. ఆ వ్యక్తి వణికిపోతున్నాడు.

"చెప్పు, ఈపనికి నిన్ను నియమించిందెవరు? గోవింద రావుపై నల్లత్రాచుని వుసిగొల్పి అతన్ని చంపమని నిన్ను వుసిగొల్పిందెవరు?" కఠినంగా ప్రశ్నించాడు జలంధర్.

"నిత్యానంద స్వాములవారు!" తలొంచుకుని చెప్పాడు ఆ వ్యక్తి వణికిపోతూ.

స్థాణువై పోయాడు గోవిందరావు.

మురళి చిన్నగా దగ్గి చెప్పసాగాడు.

"నువ్వు ఎప్పుడూ సంతోషంగావుంటూ నవ్వుతూ ఎదుటివాళ్ళనికూడా నవ్వించేవాడివి. వున్నట్టుండి ఏదోలా మారిపోయావు. ఏదోబాధ నిన్ను తినెయ్యసాగింది. అది గమనించింది భవాని. నీకు తెలియకుండా నాకు కేబుల్ పంపి నన్ను పిలిపించింది.

"భవానితో మాట్లాడాను. నీ బాధకు కారణం భవాని నోటమ్మటవిని ఆశ్చర్యపోయాను. పదిరోజుల్లో నువ్వు చనిపోబోతున్నావట.

"ఎంత స్వాములవారయినా ఎదటి మనిషి ఆయుష్షు ఎలా చెప్పగలడు? అదీ అంత ఖచ్చితంగా. నాకేదో అనుమానం వేసింది. నీతో వాదించాను.

"కాని నువ్వు నమ్మలేదు. ఇది ద్వాపరయుగం కాదు. ఈ ఇరవయ్యో శతాబ్దంలో చదువు సంస్కారం నాగరికత మూర్తీభవించిన నీలో యింతటి మూఢనమ్మకమా? ఆశ్చర్యపోయాను. ఎవరికేనా చెప్పినా నవ్విపోయే విషయం.

"అయినా ఆ స్వాములవారిని ఓసారి చూడాలన్పిం చింది. వెళ్ళాను. ఏదేదో వుపన్యాసమిచ్చాడు. చివరగా నన్ను, ఓ అమ్మాయిని పిల్చాడు.

"ఎన్నో రోజులుగా, నెలలుగా స్వామి పిలుపుకోసం ఎదురుతెన్నులు చూస్తోన్న 'భక్తులు' అంతమంది వుండగా ఆరోజువచ్చిన నన్నే పిలవటంలో అర్థం? నా అనుమానం బలపడింది.

"ఆయన చెప్పినవి నమ్మినట్టు, అతనిపై నాకు అమిత మయిన నమ్మకం కలిగినట్లు నటించాను. అతని కళ్ళలో మెరుపు గమనించాను.

"ఆ అమ్మాయి— యశోద విషయాలు స్వామి చెప్ప బోయేముందు నన్నూ అక్కడే వుండనిచ్చాడు నాకు మరింత నమ్మకం కల్గించాలని. ఆమె విషయంలో అతను చెప్పిన విషయాలన్నీ నిజమని యశోద ఒప్పుకుంది.

"తర్వాత ఆమె ఆటోలో వెళ్ళిపోయింది. నేనూ, టాక్సీ పిలిచి ఆమెకి తెలీకుండా అనుసరించాను. వాళ్ళ యిల్లు కనుక్కుని వాకబు చేశాను.

"అసలు యశోదకు చెల్లెలే లేదని తెలిసింది. నాకు దిక్కు తోచలేదు. ఇందులో ఏదో మిస్టరీ వుందనే నమ్మకం మాత్రం బలపడింది.

"ఈ మిస్టరీని ఛేదించటం నా ఒక్కడివల్లా సాధ్య మయ్యేపని కాదని తోచింది. అప్పుడప్పుడూ ఇక్కడికి వచ్చినప్పుడు జలంధర్‌గారి పేరు వినివుండటంతో, టెలి ఫోన్ డైరెక్టర్‌లో వారి అడ్రస్ వెదికి వారిని కలిశాను"

ఆ తర్వాత చెప్పమన్నట్టుగా జలంధర్ కేసి చూశాడు మురళి.

అంత్యదశ కొచ్చిన రెడ్ విల్సని అష్ట్రేలో పడవేసి

మరో సిగరెట్ వెల్గించుకొని ప్రారంభించాడు డిటెక్టివ్ జలంధర్.

"మురళి నన్ను కలిసి అన్నివిషయాలూ వివరించారు. స్వశక్తితో బిజినెస్‌ని యింతగా ఇంప్రూవ్ చేసుకొన్న మీరుకూడా మూఢనమ్మకాలికి లొంగిపోవటం నన్నూ ఆశ్చర్యపరచింది. అవతార పురుషుడుగా చెప్పబడుతున్న ఆ స్వామీజీ అసలు అవతారమేమిటో తేల్చుకోవాల న్పించింది.

"యశోద స్వామీజీ తరఫు మనిషేనని గ్రహించాము. ఆలోచించి చూడగా మీకుటుంబంపై స్వామీజీ కన్ను పడిందని, మీ ప్రాణంపోతే అతనికేదో లాభం వస్తుం దని వూహించాం. అదేదో తెల్సుకోవాలన్పించింది. మరి అది నువ్వు చెబుతావా నన్నే చెప్పమంటావా మిస్టర్ దయానంద్?" వెనుకనున్న దయానంద్ కేసి దృష్టి మర లుస్తూ అన్నారు జలంధర్.

"దయానందా? ఏమిటి మీరంటున్నది? అతను నా పర్సనల్ అసిస్టెంట్ జలంధర్ గారూ!" అన్నాడు గోవిందరావు.

"ఇతను బిజినెస్ వ్యవహారాల్లో మీ పర్సనల్ అసి స్టెంట్. కాని మీ ఆస్తిని కాజేసే పధకాన్ని జయ ప్రదంచేసే వ్యవహారాలలో స్వామీజీ పర్సనల్ అసి స్టెంట్."

"ఆఁ?"

"అవును, మీ తదనంతరం మీ ఆస్తి అంతా మీ కూతురికి చెందుతుంది. మురళి భవానిని వివాహం చేసు కుంటే వాళ్ళిద్దరికి చెందుతుంది. ముందుగా మీ అడ్డు తొలగించుకోవాలనుకున్నాడు.

్ల' వివరాలు రహస్యంగా
తో యధాతథంగా చెప్పి
పాదించుకున్న స్వామీజీ
ప్రజలు. ఈ విధంగా
ద్ పై అనుమానం యెలా
త్రం రావటానికి ఆ అను
యి?
సరళి వివాహం చేసుకొని
తుండగా మధ్యలో విమాన
స్త కష్టమయిన పనయినా
వృష్టిలో కొత్తదంపతులు
ఎంచక్కా' వచ్చిపోతారు.
రాదు.
యినా ఈ ఆస్తిని అనుభ
య్యటంలో సిద్ధహస్తుడైన
తో మార్చుకోవటం కష్ట

వివరాలన్నీ?'' మెదడు
గోవిందరావు.
? ఈ రాత్రి మీ ప్రాణా
తకం రాశారు ఆలోచించి
మీ ఆస్తిని పంచుకోవాలో
సమయంలో పాత కథను
వీళ్ళు మాట్లాడిన మాట
నంద్ పక్కకి అమర్చిన
మావస్తున్న టేప్ రికార్డర్ కి
పు ఆన్ చేశారు జలంధర్.

వినేకొద్దీ గోవిందరావు ముఖం ఎర్రబడసాగింది. అంచలంచెలుగా దయానంద్ ముఖం నల్లబడింది.

"ఎంత నాటకం? నన్ను క్షమించండి జలంధర్ గారూ. మూఢనమ్మకాల ముసుగులో మా కుటుంబం 'గోవిందా' కావటానికి నేనే కారణం అయ్యుండే వాణ్ని. మీ ఋణం, మురళి ఋణం ఎలా తీర్చుకోను?" డగ్గుత్తికతో అన్నాడు గోవిందరావు.

"నా ఋణం మీ బదులు మురళి తీర్చేశాడు. మురళి ఋణం ఎలా తీర్చాలో మీకు తెల్సు" చిరునవ్వుతో అన్నాడు జలంధర్.

ఆనందబాష్పాలు రాలుతుండగా మురళి చెయ్యి ఆప్యాయంగా నొక్కాడు గోవిందరావు.

"మరి, స్వామీజీ ఏమయ్యాడు? గుట్టు బయట పడిందని పారిపోయాడా?"

"ఆఁ, జెండా ఎత్తబోయాడు. పట్టుకునేసరికి తెల్ల జెండా ఎత్తాడు. నల్లజెండా ఎత్తించి మరీ కటకటాల్లో తోశాం. ఇప్పుడక్కడ మీ అవతార పురుషుడు మరో అవతారంలో కన్పిస్తాడు. యశోదకూడా అక్కడేవుంది.

"సాయంత్రం అలా ఈవినింగ్ వాక్ గా రండి స్టేషన్ వేపు. స్టేట్ మెంట్ యిచ్చినట్టూ వుంటుంది. ఆ అవతార పురుషుడిని చూసినట్టూ వుంటుంది." చిరునవ్వుతో అంటూ లేచారు డిటెక్టివ్ జలంధర్!

—: ఐపోయింది :—